జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం ,18, జులై 2024 4 పేజీలు

శివాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న

# సివిల్ జడ్జి పద్మ సాయి



**జమ్మికుంట, జూలై17( ప్రజా జ్యోతి):** జమ్మికుంట లోని బొమ్మలాగుడి శివాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజరాబాద్ ఫస్ట్ క్లాస్ సివిల్ జడ్జ్ పద్మసాయిశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ పద్మసాయిశ్రీ ని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజల అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు.

# ఘనంగా మోహర్రం పండుగ వేడుకలు

- కుల మతాలకు అతీతంగా పీర్ల ను దర్శించుకున్న భక్తులు

**జమ్మికుంట,జూలై17( ప్రజా జ్యోతి):**
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గత 9రోజులుగా నిర్వహిస్తున్న పీర్ల ను బుధవారం మోహర్రం సందర్భంగా ఉదయం 5 గంటలకే ఊరేగింపుగా వెళ్లి రన్ ఉత్సవం నిర్వహించారు.. అనంతరం పీరీలు భక్తుల ఇంటికి వెళ్లగా కుడుకలు దాస్తిల కట్టి మొక్కుల చెల్లించారు.




2లో..

## అడ్డగోలుగా అనుమతులు లేని
# మెడికల్ షాపులు



### లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది కానరాని ఫార్మసిస్టు
### నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు

**సుల్తానాబాద్ జూలై 16 (ప్రజా జ్యోతి)**
మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 3లో..

# జగిత్యాల నియోజకవర్గ ఆలయాలకు టీటీడీ అభివృద్ధి నిధులు మంజూరు

**ఒక్కో ఆలయ ధ్యాన మందిరం కోసం10 లక్షల చొప్పున 90 లక్షలు మంజూరు**

**అన్నదాతకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చరిత్రాత్మక నిర్ణయం**

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 17 ( ప్రజాజ్యోతి ) :**
జగిత్యాల నియోజకవర్గ ఆలయాలకు టీటీడీ అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, ఒక్కో ఆలయ ధ్యాన మందిరం కోసం10 లక్షల చొప్పున 90 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తొలి ఏకాదశి సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ హిందూ బంధువులకు మంచి శుభవార్త అని జగిత్యాల ప్రాంతములోని 9 ఆలయాలకు ఒక్కో ఆలయానికి 10 లక్షల చొప్పున 90 లక్షలు నిధులు మంజూరు చేసిన టి టి డి ఛైర్మెన్, ధర్మకర్తలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల పట్టణం లోని శ్రీరామ్ మందిరం,బ్రాహ్మణ వాడ,శ్రీ గుట్ట రాజేశ్వర దేవస్థానం జగిత్యాల,శ్రీ వేంకటేశ్వర దేవస్థానం అంబారిపేట్,శ్రీ కోదండ రామాలయం ధరూర్ క్యాంప్,బీరప్ప దేవాలయం జగిత్యాల,శ్రీ హనుమాన్ దేవాలయం తిప్పన్న పెట్,శ్రీ హనుమాన్ దేవాలయం, సింగరావు పెట్,శ్రీ హనుమాన్ దేవాలయం రాయికల్,శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం కొత్త పెట్ లకు ధ్యాన మందిరం,ప్రహరి గోడ,ప్రధాన ద్వారం గేట్ నిమిత్తం నిదులు మంజూరు అయ్యాయని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో ఇది వరకే ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయటం జరిగింది అని ,పనులు కూడా పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. బీర్ పూర్ లక్ష్మి



నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి గతం లో 30 లక్షల నిధులు మంజూరు చేయగా పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామీ ఆలయం అభివృద్ది కి సైతం 80 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అంతర్గం గ్రామంలో హనుమాన్ ఆలయ అభివృద్ధికి,నియోజకవర్గం లో ఇతర ఆలయాల అభివృద్ధికి నిధులు కోసం దేవాదాయ శాఖ మంత్రి గారిని కలిసి విన్నవించడం జరిగింది అని అన్నారు. లిమన దేశానికి రైతే వెన్నెముక రైతు పక్షపాతి,రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న అప్పుల పాలు కాకూడదు అని రుణ మాఫీ అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణ మాఫీ అనేది హర్షణీయమని, ఏకకాలం లో అమలు చేయటం అనేది చరిత్రాత్మకం అన్నారు. రైతుల పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు కోరే గంగ మల్లు, కుసరి అనిల్,కూతురు రాజేష్,వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు తక్కురి మల్లేశం,రఘు పతి,రాజన్న,సురేష్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అనుమతులు లేని మెడికల్ షాపులు





మొదటి పేజీ తరువాయి

**మీకు తల నొస్తోందా..?** జ్వరం వస్తోందా? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు. అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. తలెత్తిన అనారోగ్యం గురించి చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులూ ఇస్తారు. ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో.. ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఈ విధంగా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. నియంత్ర అధికారులు పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా మంది దుకాణదారులు పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్‌ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. ఈ తరహా సిర్‌పలు డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరెన్ని, ఏమి అడిగినా ఇచ్చేస్తున్నారు.

**ఎక్స్‌పైర్డ్ మందులూ అమ్ముతున్నారు....**

డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన కంపెనీ ఔషధాలు లేకుంటే, వాటికి బదులు వేరే కంపెనీ మందులను అంటగడుతున్నారు. ఏమన్నా అంటే.. 'సేమ్ ఫార్ములా.. కంపెనీ మాత్రమే వేరు. ఇది కూడా దానిలాగే పనిచేస్తుంది.' అని చెబుతున్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుమారు 21 మెడికల్ షాపులున్నాయి. మరి కొంతమంది అందులోనే క్లినిక్ కూడా నడిపిస్తున్నారు రోజూ ప్రతి చిన్న, పెద్ద దుకాణాల్లో రూ.3వేల నుంచి రూ.లక్ష వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో పనిచేసే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల అడ్రెస్సే లేదు. వారు ఎక్కడ ఉంటారో.. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్నారు. అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.

**లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది...**

సుల్తానాబాద్ మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు .డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి.

**ఆర్ఎంపీల సిఫారసు తో మెడికల్ షాప్ లో పర్సంటేజ్...**

జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఆర్ఎంపి లతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుకుంటున్నారు.

# ఓసిపి ఫైవ్‌ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ (పా)

**గోదావరిఖని , జులై 17 (ప్రజాజ్యోతి)**



సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి జి వి రెడ్డి ఆర్జీ 1 ఓ సి పి 5ప్రాజెక్టు ను పరిశీలించారు.బుధవారం ఓసిపి ప్రాజెక్టును సందర్శించిన ఆయన అక్కడి పని స్థలాలను పరిశీలించారు. వర్షాకాలం లో కోల్ డిస్పాచ్ కొనసాగేందుకు సర్ఫస్ నిల్వలు పెంచుకోవాలని,ఉత్పత్తి అండ్ రక్షణ పెంచేందుకు తగిన సలహాలు, సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1జియం చింతల శ్రీనివాస్,అర్జీ టు జి ఎం సి హెచ్ శ్రీనివాస్,అర్జీ3 జి యం ఎన్. సుధాకర్,ప్రాజెక్ట్ ఆఫీసర్ కే.చంద్రశేఖర్,కాలిరీ మేనేజర్ అనిల్ గబలే,సింగరేణి సి ఎం ఓ ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, సర్వే అధికారి చంద్రమౌళి,పి సి పటేల్ ఇంచార్జి పాల్గొన్నారు.

# జర కరుణించ రాదమ్మ వానమ్మా...

**● అనపురం రమేశ్ గౌడ్. ఎంఏ**

**జమ్మికుంట, జూలై20( ప్రజా జ్యోతి):**



జర కరుణించ రాదమ్మ వానమ్మా ఎదురు సూడవట్టే నీకై నేలమ్మా. ఆ పాదాలు బురదలో దిగితేనే అన్నం మెతుకులు లేకుంటే అన్నమో రామచంద్రా ఆ చేతులు మట్టిని తాకితేనే ఆకలి దూరం లేకుంటే ఆగం బతుకులు ఆ శరీరం వానలో తడుస్తనే లోకానికి ఆశలు లేకుంటే అడియాశలు ఆ జీవి పోలంలోన సెమట చిందిస్తేనే జనాలకు వెలుగులు లేకుంటే చిమ్మ చీకట్లు ఆ జీవి ఆరుగాలం శ్రమిస్తేనే అందరికీ ఆనందం లేకుంటే ఆకలి కేకలు మరిజి ఆ జీవికి ఎన్ని ఇక్కట్లో వాన చినుకుల కోసం ఎదురు చూపులు పెట్టుబడి కోసం పడిగాపులు అతివృష్టి అనావృష్టిల పోరాటం విషపురుగులతో చెలగాటం లోకం కోసం ఆరాటం ఆఖరికి అల్లికల్లి సున్నకు సున్న ఐనా మనసున్న మారాజు రైతన్న నువ్వు లేకుంటే లోకమే చిన్న బోవన్న జర కరుణించ రాదమ్మ వానమ్మా ఎదురు సూడవట్టే నీకై నేలమ్మా.

# సేవాదళ్ సభ్యుడు కట్ట శ్రీను రక్తదానం

**కోరుట్ల జూలై 17 (ప్రజాజ్యోతి)**

కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 100 సంవత్సరాల వృద్ధురాలు పడాల నరసమ్మ కి అత్యవసర పరిస్థితిలో ఆపరేషన్ నిమిత్తం ఎంతో అరుదైన %ూదీ% నెగెటివ్ రక్తం అవసరం అవ్వగా ఇట్టి సమాచారాన్ని కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కు సమాచారం ఇవ్వగ వెంటనే స్పందించిన కట్ట శ్రీను స్పందించి తన %ూదీ% నెగెటివ్ రక్తాన్ని అందించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతున్న అత్యవసర సమయంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాపాయ స్థితిలో ఇబ్బంది పడుతున్నారని కావున యువకులు స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరమైతే 9966005153 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. రక్త దానం చేసిన కట్ట శ్రీనివాస్ ను హాస్పిటల్ సిబ్బంది,రోగి బంధువులు పలువురు అభినందించారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**బోధన్, జూలై 17 (ప్రజా జ్యోతి) :**
బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో రైతులతో కలిసి బుధవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బెల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చడం రైతులకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేసే విధంగా నిర్ణ యాలు తీసుకోవడం హర్షం వ్యక్తం చేశారు. నేటి నుండి రైతుల ఖాతాలో ఒక లక్ష రూపాయల రుణం వారి వారి ఖాతాలో జమ ఐతున్నందుకు ఎస్సీ,ఎస్టీ, బిసి,చిన్న,సన్నకారు రైతులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగాధర్ మాది గ,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ సాయిలు మాదిగ, సీనియర్ నాయకులు బాపుల సాయిలు మాదిగ, బండారి పల్లి తిరుపతి అంబేద్కర్ కాలనీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి శ్రీ విఠలేశ్వర మందిరంలో ఘనంగా ఏకాదశి పూజలు





**కోటగిరి, జులై 17, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఆషాడ మాసం ఏకాదశి సందర్భంగా సంధ్య విజయ మహారాజ్ ఆధ్వర్యంలో పాండురంగానికి నూతన వస్త్రాలు ఆభరణాలు అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందిరము ప్రాచీన కాలం నుండి నెలకొన్నదని ఈ దేవస్థానానికి పండర్పూర్ దేవస్థానానికి అయోవా సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు పండర్పూర్ దేవస్థానం భక్తులు కూడా వచ్చి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు ఈరోజు సాయంత్రం కోటగిరి గ్రామంలో గావ్ దిండు తో ఊరేగింపు నిర్వహించారు వచ్చి అనంతరం ఆలయంలో భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆడపిల్లలు ప్రత్యేక నృత్యాన్ని నిర్వహించారు రాత్రి వేళలో ప్రత్యేక భజన నిర్వహిస్తామని ఉదయం ఉపవాసం ఉన్నవారికి అన్నదాన కార్యక్రమం అలా కమిటీ సభ్యులు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నీలి సంతోష్, కమ్మరి పెద్ద గంగాధర్, కోయ్యూర్ చిన్న సాయిలు, బాబయ్య, కాపు కొండ శ్రీనివాస్, గాండ్ల చౌదరి భూమయ్య, ఎల్లప్ప, శకుంతల, మౌనిక, గ్రామంలో ఉన్న భక్తులందరూ పాల్గొన్నారు.

## దశల వారి పోరాటాల ఫలితంగానే గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు విడుదల

**పోరాడి సాధించిన కార్మిక వర్గానికి విప్లవ జోహార్లులి**
**భారతకార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)**
**జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్.**




**సిరికొండ, జులై 17 ప్రజా జ్యోతి (ప్రతినిధి):**
దశలవారి పోరాటాలు చేసిన ఫలితంగానే గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాల చెల్లింపుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, పోరాడిన గ్రామ పంచాయతీ వర్కర్స్ కు విప్లవ అభినందనలు తెలియ జెస్తున్నట్టు భారతకార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్. తెలియజేశారు. బుధవారం నాడు సిరికొండ మండల కేంద్రంలోని యూనియన్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతకార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతు: తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల కోసం,సమస్యల పరిష్కారం కోసం గత అనేక నెలలుగా గ్రామా మండల జిల్లా స్థాయిలలో అనేక సార్లు వివిధ రూపాలలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. డిపిఓ జిల్లా కలెక్టర్లు నిధులు లేవు మేమేం చేయలేమని చేతులెత్తేయగా మరో దఫా జూలై 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ర్యాలీలు , ధర్నాలు నిర్వహించాం. ఎమ్మెల్యే,మంత్రులకు వినతిపత్రాలు సహితం ఇవ్వడం జరిగింది అని చివరికిజి జులై 11న చలో హైదరాబాద్ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యాలయాన్నికి రాష్ట్ర నలుమూలల నుంచి కదిలి వచ్చిన వందల మంది గ్రామపంచాయతీ కార్మికులతో తో ముట్టడించడం జరిగింది. నెలల తరబడి పెండింగ్ జీతాలు ఉంటే మేము ఏమి తిని బతకాలి , మా అవసరాలు ఎలా తినాలి, మేము ఎట్లా పని చేయాలి, మా కుటుంబ అవసరాలు ఎలా తీరుతాయని, రోజు మూడు పూటలు ఏమి తినాలని , తిండి లేని పరిస్థితి ఈ రాష్ట్ర గవర్నమెంటు కల్పించిందని ఆవేదన అక్రోషం వెళ్లే గాక్కారు. ఈ ధర్నాలో పాల్గొన్న కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు, కార్మికులు రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించాం. మా పెండింగ్ వేతనాలపై స్పష్టమైన ఇతర డిమాండ్స్ పై స్పష్టమైన హామీ రాకపోతే ఇక్కడనే బయట ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ సార్ కి హెచ్చరిక చేయడం జరిగింది. మనం పెట్టిన 12 డిమాండ్లపై డిప్యూటీ కమిషనర్ వెస్లీ సార్ స్పష్టమైన హామీ ఇస్తూ అందులో ప్రధానమైనది పెండింగ్ జీతాలు 10 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ జులై 12వ తేదీ నాడు రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక నెలలుగా జీతాలు రాని 29676 మంది పంచాయతీ వర్కర్లకు 150 కోట్ల 57 లక్షలు రూపాయలు గ్రాంట్ రిలీజ్ చేశారు.జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించడం కోసం చర్యలు తీసుకోవాలని ఈ నిధులను వేరే అవసరాలకు మళ్ళించకుండగా జీతాల కోసమే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. మిగతా డిమాండ్స్ పరిష్కారం కోసం ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) పిలుపు అందుకొని అనేక పోరాటాల్లో పాల్గొన్న కార్మిక సోదర సోదరిలకు విప్లవ జైజైలు తెలియజేస్తున్నాం. అని,ఈ విజయం కార్మికులందరిది అని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయరెడ్డి, మండల నాయకులు ఈ. రమేష్, ఈ. రమేష్, బి. కిషోర్,పి డి ఎస్ యు ఆర్మూర్, డివిజన్ నాయకులు కె. ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాదు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ గణేష్




**ముస్తాబాద్ జూలై 17(ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల నూతన ఎస్ఐ గా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో సి హెచ్ గణేష్ మంగళవారం రోజున బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు ఉన్న ఎస్ఐ శేఖర్ రెడ్డి బదిలీ పై కరీంనగర్ కు వెళ్లగా ఆయన స్థానం లో గణేష్ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గణేష్ కి పలువురు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **రైతులను ఉద్దేశించి మాట్లాడనున్న సీఎం రేవంత్ రెడ్డి**
- **సంబరాలకు ముస్తాబవుతున్న రైతు వేదికలు**
- **ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**జమ్మికుంట, జూలై17( ప్రజా జ్యోతి):**



హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, రైతుల రుణమాఫీ కి ఇచ్చిన హామీని నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు రైతుల ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు. ఇట్టి కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేసి రైతులను రైతు వేదికల వద్ద కి వచ్చేలా చూడాలని ప్రణవ్ పిలుపునిచ్చారు..ఇట్టి కార్యక్రమము విజయవంతం చేయుట కొరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులను చైతన్యం చేస్తున్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 17**
మండలంలోని దుర్గనగర్ కింది తండాలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్ఐ గంగాధర్ తెలిపారు.మృతురాలికి సుమారు 75 సంవత్సరాల వయసు్సు ఉంటుందన్నారు.మృతురాలి ఒంటి మీద ఎరుపు,తెలుపు డబ్బాల నైటీ కలదు.ముఖంపై క్రిములు పరుతున్నందున గుర్తు పట్టుటకు వీలుగా లేదన్నారు.స్థానికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.